క్లుప్తంగా

ఆరోగ్య కేంద్రం తనిఖీ



మరిపెడ: వడదెబ్బ తగిలిన పేషెంట్లపై తక్షణమే స్పందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి సూచించారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీష, వైద్యాధికారి గుగులోతు రవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతరాణి, సూపవైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



మహబూబాబాద్ రూరల్: మండలంలోని పర్వతగిరి గ్రామపంచాయతీ పరిధిలోని రేకులతండాలో సోమ్లాతండా సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, పర్వతగిరి ఎంపీటీసీ భూక్య రామచందర్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మురళీనాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీతారాంనాయక్‌ను మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో పార్లమెంట్ పోలింగ్ బూత్‌ల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్, మాజీ ఎంపీ సురేష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్లయ్యనాయక్‌కు అభినందనలు

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్‌ను హైదరాబాదులో శనివారం పలువురు మర్యాదపూర్వంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్, న్యాయవాది రామకృష్ణ, నరేష్, శశి, భీమా, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి




మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ప్రముఖ యువ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు, యువకవి, రచయిత చిర్ర సతీష్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస సదస్సు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెంచీల వితరణ



కురవి: మండలంలోని కందికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బండి శంకరయ్య జ్ఞాపకార్థం మనవరాలు డాక్టర్ శ్వేత(ఎన్ఆర్ఐ), మనుమడు బండి సౌరవ్(ఎన్ఆర్ఐ)లు రూ.1.20లక్షల విలువైన బెంచీలను శనివారం బహూకరించారు. దాతలకు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జయశ్రీ, మాజీ సర్పంచ్ హేమలత, సుశాంత్, హెచ్ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు గోవర్దన్, వీరస్వామి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మహబూబాబాద్: స్థానిక లాల్ బహదూర్ హైస్కూల్‌కు చెందిన 1999–2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు జిల్లా కేంద్రంలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గురువులు విజయలక్ష్మి, మురళీధర్, సరోజిని, సత్యవతి, శంకర్, తదితరులు పాల్గొనగా వారిని ఘనంగా సన్మానించారు.

జోరుగా వరికోతలు

- పెద్దవంగర మండలంలో 12,109 ఎకరాల్లో సాగు
- ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు



పెద్దవంగరలో వరి కోస్తున్న హార్వెస్టర్

పెద్దవంగర: యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా వరికోతలు జోరుగా సాగుతున్నాయి. ఆరునెలలు శ్రమించిన రైతుకష్టం పంట రూపంలో చేతికి అందుతుంది. మరో రెండు మూడు వారాల్లో దాదాపుగా వరి కోతలు పూర్తి అవుతాయని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. ముందస్తుగా నాట్లు వేసిన రైతులు పది రోజులుగా హార్వెస్టర్లు, చైన్‌మిషన్‌లతో వరి కోతలు చేపట్టారు.

మండల వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో 12,109 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ఎకరంలో సాగు చేసిన వరిని కేవలం గంట వ్యవధిలోనే హార్వెస్టర్లు కోస్తున్నాయి. దీంతో వరికోత మిషన్లకు గిరాకీ పెరిగింది. హార్వెస్టర్లకు గంటకు రూ.1900నుంచి రూ. 2300 వరకు తీసుకుంటున్నారు. ట్రాక్టర్‌లోకి మార్పిడి చేస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పెద్దవంగర మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10, ఐకేపీ ఆధ్వర్యంలో మరో 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ప్రైవేట్‌కే మొగ్గు..

యాసంగి సీజన్‌లో పండిన ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నా.. రైతులు మాత్రం ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిండానికి మొగ్గు చూపుతున్నారు. వ్యాపారులు 15 రోజుల వ్యవధిలో డబ్బులను చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలంటే తేమ శాతం, మట్టి, తాలు పేరిట తరుగు, హమాలీ తదితర ఖర్చులు రైతులే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు ఏ గ్రేడ్ రూ.2,203, కామన్ గ్రేడ్ రూ.2,183 చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న రకానికి బీ గ్రేడ్ ధరనే చెల్లిస్తుంది. దొడ్డు రకాలకే ఏ గ్రేడ్ ధర అమలు చేయడంతో వ్యాపారులు పచ్చి ధాన్యం సన్నాలకు క్వింటాకు రూ. 2,350 నుంచి రూ.2,400 వరకు చెల్లిస్తున్నారు. ఎండిన ధాన్యానికి రూ. 2,300 నుంచి రూ. 2,600 వరకు ప్రైవేట్ వ్యాపారులు చెల్లిస్తున్నారు. దీంతో రైతులు మిల్లర్లకు, వ్యాపారులకే ధాన్యం విక్రయించడానికి మొగ్గు చూపుతున్నారు.



పోచంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం

దళారులను నమ్మి మోసపోవద్దు



దళారులను ధాన్యం విక్రయించి మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. రైతులందరూ నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకు వచ్చేలా అవగాహన కల్పించాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాం.

– కాకిరాల హరిప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్, తొర్రూరు

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



తొర్రూరు: వేడుకల్లో పాల్గొన్న సంఘం నాయకులు



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో..



గూడూరులో..

గూడూరు: తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సంఘం ప్రతినిధులు రవీందర్, అనిల్‌కుమార్, శ్రీలత, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

డోర్నకల్: పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయుడు తుమ్మ వెంకటప్పయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు నామా వెంకటేశ్వర్లు, వివేక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, మారెడ్డి, అమీన్, సాత్విక్ పాల్గొన్నారు.

కురవి: రాజీలేని సమరశీల పోరాటాల రథసారధి టీఎస్ యూటీఎఫ్ అని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి కె.రాజశేఖర్, సురేష్, ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రదీప్‌కుమార్, మల్లయ్య, వీరన్న పాల్గొన్నారు. సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సంఘం జెండాను శంకర్ ఎగురవేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, కృష్ణాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మంజుల, లక్ష్మీనర్సయ్య, శ్రీలక్ష్మీ, శాంత కుమారి, విష్ణు, సోమేశ్వర్, కల్పన, రమ్య, కల్పన, హెచ్ఎం బంగారి, మమత పాల్గొన్నారు.

తొర్రూరు: ఉద్యమాలు, పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహాస్వామి, మురళీకృష్ణ, యాకుబ్, నాగమల్లయ్య, వెంకటేశ్వర్లు, శేఖర్, యాకయ్య, వంశీకృష్ణ, చైతన్య, జంపన్న, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, లింగరాజు, విజయ్‌కుమార్, అజయ్, జనార్దన్, రవి పాల్గొన్నారు.

గార్ల: గార్ల ఆశ్రమ పాఠశాలలో యూటీఎఫ్ సంఘం జిల్లా నాయకుడు భద్రునాయక్ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్‌కుమార్, హెచ్ఎం.కోటేశ్వరి, మధు, ఎల్లయ్య, చంద్రాసింగ్, రాము, శ్రీనివాస్, అనురాధ పాల్గొన్నారు.

పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలి



ర్యాలీ నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

నెహ్రూసెంటర్: కుల, మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమగ్రత, సమైక్యతకు తూట్లు పొడుస్తున్న మోదీ పాసిస్టు పాలనకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు అన్నారు. పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ స్థాయి సమావేశం జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ పదేళ్ల పాలనలో దేశంలోని దళిత, క్రిస్టియన్, మైనార్టీ ఆదివాసీలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కమిటీని ఎన్నుకున్న అనంతరం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో గోవర్ధన్, మామిడాల సత్యనారాయణ, గౌని ఐలయ్య, ఐలయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, యాకన్న, శ్రీధర్, శ్రీశైలం, పద్మ పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నెహ్రూసెంటర్: సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక నిధి వసూలు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలన్నారు. 50 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.5వేల పెన్షన్ చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దుర్గారావు, లాలు, లక్ష్మణ్, వీరస్వామి, శ్రీను, రాజు, ప్రసాద్, బాబు, వెంకన్న, సేవ్య, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మరిపెడ రూరల్: మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో జలదాత దుస్సా ఉమా, శ్రీనివాస్ దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం జనవికాస మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సహ కోర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నివాస గృహాల మధ్య వ్యర్థాలు



లోక్యతండాకు వెళ్లే దారిలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన వ్యర్థాలు

మరిపెడ: మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మరిపెడలోని లోక్య తండా బజారు, రామ విలాస్‌వీధి, పూలబజారు తదితర వీధులలో నివాస గృహాల మధ్య వ్యర్థ పదార్థాలు పేరుకుపోయాయి. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పాలకులు ఇప్పటికైన వ్యర్థాలను తొలగించి ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అంబేడ్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న సత్యనారాయణ

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు, యువత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం, ఆలోచనలు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ 'ఆలోచనలు– భారత రాజ్యాంగం– నేటి రాజకీయాలు' అనే అంశంపై కళాశాలలో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో మంచి రాజకీయ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్, టీజేఎస్ బాధ్యులు, విద్యార్థి విభాగం నాయకులు ఇరుగు మనోజ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, ప్రసాద్, అధ్యాపకులు శంకర్, రవి, కృష్ణారావు, పాషా, ముత్తయ్య, నరేష్ పాల్గొన్నారు.

పార్వతి, రామలింగేశ్వరస్వామి కల్యాణం



పార్వతి, రామలింగేశ్వరస్వామిలను ఊరేగిస్తున్న భక్తులు

తొర్రూరు రూరల్: మండలంలోని మాటేడు గ్రామంలోని దేవాలయంలో పార్వతి, రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. అభిషేకాలు చేసి ప్రత్యేక పూజల నడుమ, అత్యంత వైభవంగా వేదమంత్రాల నడుమ నిర్వహించి, అనంతరం గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరనేని పినాకపాణి, సునీత దంపతులు, కాల్వకోలన్ ఝాన్సీ, నరేన్‌రాజు దంపతులు, లక్ష్మి, దుర్గరాజు దంపతులు, బాపేశ్వరి, రజినీకాంత్ దంపతులు, అర్చకులు రమేష్‌శర్మ, శివశర్మ పాల్గొన్నారు.

కార్యకర్తలపై దాడి చేయడం సరికాదు



మాట్లాడుతున్న శ్రీనివాస్

తొర్రూరు రూరల్: అధికార అహంకారంతో బీఆర్ఎస్ కార్యకర్తలపైన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేయడం సరికాదని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎండి అక్బర్‌పై కొంత మంది దాడి చేయడంతో తీవ్ర గాయాలతో తొర్రూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం బీఆర్ఎస్ నాయకులు ఆయనను పరామర్శించారు. ఈసందర్భంగా విలేకరులతో జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకునే విధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎస్పీ, డీఎస్పీలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామలింగం, ఐలయ్య, రవి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

గూడూరు: మండలంలోని అప్పరాజ్‌పల్లి గ్రామంలో శనివారం శ్రీసీతాలక్ష్మణహనుమత్ సమేత శ్రీకోదండరామ చంద్రస్వామి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు మూడు రోజులుగా వేద పండితుల పూజలు, హోమాలు, మంత్రోశ్చరణల నడుమ కనుల పండువగా జరుగుతున్నాయి. తీర్థప్రసాద వితరణతోపాటు ఆలయ కమిటీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయశ్రీ విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గీతా అమరేందర్‌రెడ్డి, భూక్య చందర్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

మరిపెడ రూరల్: మానవ అక్రమ రవాణాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సోషల్ సర్వీస్ సొసైటీ (ఎఫ్ఎంఎం) సంస్థ ఫీల్డ్ మండల కోర్డినేటర్ నీరుడు శిరీష సూచించారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మహిళలకు ఎఫ్ఎంఎం ఆధ్వర్యంలో 'బాలల అక్రమ రవాణా, నిర్మూలన' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో చింతమల్ల సుగుణ, మీసాల సావిత్ర, దార్ల పాపమ్మ, సుభద్ర, భాగ్యమ్మ, ప్రమీల, లచ్చమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

గంగారం: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలోని కోదండ రామాలయంలో జరిగే శ్రీరామనవమి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై రవికుమార్ తెలిపారు. శనివారం ఎస్సైరవి కుమార్‌ను ఆలయ ట్రస్ట్ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు శ్రీకాంత్, సునారి వెంకటేశ్వర్లు, సమ్మయ్య, పూజారి రవి తదితరులు పాల్గొన్నారు.

గొప్ప నాయకుడు జార్జిరెడ్డి

తొర్రూరు రూరల్: నిరంతరం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడు జార్జిరెడ్డి అని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ కొనియాడారు. శనివారం డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జార్జిరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు లక్ష్మణ్, రాము, కుమార్, దేవేందర్, శేఖర్, మహేందర్, బాలు, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడాలి

కొత్తగూడ: జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు అలువాల నరేష్ సూచించారు. జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నిఖిల్, వినయ్ భరత్, నవీన్, రాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

18నుంచి జాతర

గార్ల: మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న మర్రిగూడెం గ్రామంలోని దర్గాషరీఫ్, శ్రీబాలాజీ, దుర్గా రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 18, 19 తేదీల్లో జాతర నిర్వహించనున్నట్లు దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు, అర్చకుడు భూక్యా కాంతారావు శనివారం తెలిపారు.

సమగ్ర విచారణ జరపాలి

గార్ల: బెరైటీస్ ఖనిజం అక్రమ రవాణాపై సంబంధిత జిల్లా అటవీ అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఖనిజ అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడారు.

నగదు బహుమతి అందజేత

కురవి: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు నగదు బహుమానం శనివారం ప్రిన్సిపాల్ సంతోష్ అందజేశారు. 43 మంది విద్యార్థులకు నగదును అందజేశారు. బి.కావేరి, జె.గౌతంలకు ఎక్కువగా రూ.5,500ల చొప్పున అందజేశారు.

విస్తృతంగా వాహన తనిఖీలు



చిన్నగూడూరు: మండల పరిధిలోని ఉగ్గంపల్లి శివారులో శనివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బలగాలతో కలిసి తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50వేల కంటే ఎక్కువ నగదు తమ వెంట తీసుకెళ్లరాదని, అత్యవసరంగా డబ్బులు తీసుకెళ్లాలంటే ఆధారాలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కిషన్ నాయక్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

40 లీటర్ల గుడుంబా స్వాధీనం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని గడ్డిగూడెం తండాగ్రామ పరిధిలో రూరల్ పోలీసులు శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 40 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీదారులు శాంతి, విజయ, సేవాపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో రూరల్ ఎస్సై దీపికరెడ్డి, ఏఎస్సై రమేష్, సిబ్బంది బాలరాజు, సంపత్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ నాల్గో వార్డు పరిధిలోని లాల్యాతండాలో శనివారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 17 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున స్థానికులు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ వరుణ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శోభన, ఏఎన్ఎం విజయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ



కురవి: సీరోలు మండలం కాంపల్లి శివారు సక్రాం నాయక్ తండా జీపీలో శనివారం ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం, ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌లు వేర్వేరుగా కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గంగారంలో..

గంగారం: మండలంలోని కాటినాగారం గ్రామంలో బొడ్రాయి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు.

బీజేపీలో చేరిక

దంతాలపల్లి: బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పాలంపల్లి రమణశర్మ బీజేపీలో చేరాడు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ విజయ సంకల్ప సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపాడు.

వాహనాలను సీజ్ చేస్తాం..

గార్ల: మండలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై జీనత్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మర్రిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా రిజిస్ట్రేషన్ చేయించుకోని వాహనాలను ఆపి, వాహన యజమానులకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్, హెడ్ కానిస్టేబుళ్లు బాలకృష్ణ, శ్యామ్, తిరుమలరావు, మంగీలాల్, శ్రీను పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాలు నిర్మించాలి

నెహ్రూసెంటర్: జిల్లాల్లో, మండలాల్లో దళితుల అభ్యున్నతి కోసం కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాధా, సుధా, ఎలేందర్, సందీప్, బాబు, సాంబయ్య పాల్గొన్నారు.

రేపు ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశం

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నర్సంపేటలో ఈనెల 15వ తేదీన నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య శనివారం తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని, అనుబంధ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646